చెప్పవే ప్రేమా చెలిమి చిరునామా ఏ వైపు చూసినా ఏమి చేసినా ఎక్కడున్నా ||2||
మనసంతా నువ్వే మనసంతా నువ్వే మనసంతా నువ్వే నా మనసంతా నువ్వే

ఇప్పుడే నువ్విలా వెళ్ళావనే సంగతీ గాలిలో పరిమళం నాకు చెబుతున్నదీ ||2||
ఏపుడో ఒకనాటి నిన్ననీ వెతికాననీ ఎవరు నవ్వనీ
ఇపుడూ నిను చూపగలననీ ఇదిగో నా నీడ నువ్వనీ నేస్తమా నీకు తెలిసేదేలా...
చెప్పవే ప్రేమా చెలిమి చిరునామా ఏ వైపు చూసినా ఏమి చేసినా ఎక్కడున్నా..

ఆశగా ఉన్నది ఈ రోజే చూడాలనీ గుండెలో ఊసులే నీకు చెప్పాలనీ ||2||
నీ తలపులు చినుకు చినుకుగా దాచిన బరువెంత పెరిగినా
నిను చేరే వరకు ఎక్కడ కరిగించును కంటి నీరుగా స్నేహమా నీకు తెలిసేదెలా...
చెప్పవే ప్రేమా చెలిమి చిరునామా ఏ వైపు చూసినా ఏమి చేసినా ఎక్కడున్నా
మనసంతా నువ్వే మనసంతా నువ్వే మనసంతా నువ్వే నా మనసంతా నువ్వే

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy